ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Date = 23-9-72 = D.C

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ధరించుటకు అందంగాను, కొనుటకు చౌకగాను
ఆధునిక
మూటింగులు
ఇండియాలోని ప్రముఖమిల్లులనుండి వచ్చాయి
ఎస్. హెచ్. దయాల్స్
మిట్టికోడ్ దయాల్స్ ఎదుట హైదరాబాద్
(Khan & Sons)

మీనాక్షి పంపులు, మోటార్లు
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచే ఆమోదింపబడినవి
Sales Branch MEENAKSHI INDUSTRIES
Secunderabad, Phone No 72996
5-1-526/2, Hill Street Ranigunj
(ARTEX)

112346

సంపుటి: 12 సంచిక 346 * సికిందరాబాద్ 23—9—1972 శనివారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

పట్టణఆస్తిపై గరిష్ఠపరిమితి ఐదులక్షలరూపాయలు ఉండాలని సిఫార్సు

నివాసగృహాల మినహాయింపునకు కాంగ్రెస్ నాయకుల బృందం సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 (యు. ఎన్. ఐ)

పట్టణ ఆస్తుల విషయంలో ఐదు లక్షల రూపాయలు విలువచేసే ఆస్తి ఒక కుటుంబానికి గరిష్ఠ పరిమితిగా ఉండాలని కాంగ్రెస్ నాయకులతో కూడిన కమిటీ సిఫార్సు చేసింది.

పట్టణ ఆస్తులపై పరిమితుల సమస్య పరిశీలనకు పార్టీ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మ సమక్ష కాంగ్రెస్ నాయకులతో నియోగించిన కమిటీ, వారం రోజుల కింద సమర్పించిన 7 పేజీల నివేదికను యువ్వరికీ రహస్యంగా ఉంచారు కమిటీలో శ్రీయులు జగజీవన్‌రామ్, ఉమాశంకర్ దీక్షిత్, వై బి చవాన్, స్వరణ్‌సింగ్, కమలాపతి త్రిపాఠీ, హెచ్ ఆర్ గోఖలే, చంద్రశేఖర్, ఐ కె గుజ్రాల్, సంజీవరెడ్డి, టి అంజయ్య ఉన్నారు

ప్రతికుటుంబానికి ఒకనివాస గృహాన్ని దాని విలువతో నిమిత్తం లేకుండా- పట్టణ ఆస్తులపై విధించలేదు పరిమితుల పరిధి నుండి మినహాయించాలని కమిటీ సూచించినది నివాస గృహం విలువ నంపదపన్ను నిలుపదనల కింద నిర్ణీత పరిమితి కన్నా ఎక్కువగా ఉన్నట్లయితే పన్ను పెంచడానికి యత్నించాలని చెప్పారు

పట్టణ ఆస్తులపై పరిమితుల పట్టు కిందకు మిగులు ఆస్తులను ఏదుత్వం స్వాధీన పరచుకోవచ్చు లేదా వినియోగపరచు అని కమిటీ పేర్కొన్నది

పరిమితికి మించిన ఆస్తిని అమ్మివేయడానికి అవకాశం లేనివిధంగా శాసనం అమలులోకి వస్తే నప్పటినుండి ఏ లావాదేవీ వ్యవధి యివ్వరాదని కమిటీ అభిప్రాయపడింది

అధికారుల అనుమతిపొంది మిగులు ఆస్తిని అమ్మివేయడానికి రెండేళ్ల వ్యవధి యివ్వాలని నిర్మాణ కార్యక్రమాలు, గృహ వసతి విషయాల మంత్రిత్వశాఖ సూచించడానికి అట్టి వ్యవధి ఉండరాదని కమిటీ సభ్యులు ఎకగ్రీవంగా ఒక అభిప్రాయానికి వచ్చారు

కమిటీ నివేదిక వచ్చే 9—10 నెలలలో గాంధీజయంతి ఎ ఐ సి సి సమావేశంలో ప్రస్తావనకు రాగలదని భావిస్తున్నారు

పట్టణ ఆస్తులపై పరిమితులు దేశం అంతటా ఒకేవిధంగా ఉండడానికి శాసన నిర్మాణాన్ని కేంద్రం చేపట్టవలసి ఉంటుంది ఒక పాలపరిధిలను రూపొందించుకొని శాసన నిర్మాణానికి రాష్ట్రాలకు అనుమతించవలసి అవసరం అని కమిటీ మౌనం దాల్చింది

కమిటీ నివేదికలో ముఖ్యమైన యితర సూచనలు కిందివిధంగా ఉన్నాయి

పట్టణాల పరిధిలో ఒకపరిమితికి మించి ఉన్న భూములను సమాజహితం కోసం పాఠశాలలు విద్యాసంస్థలు గ్రంథాలయాలు పారిశ్రామిక సంస్థలు, వాణిజ్య చేదిన గిడ్డంగులు ధర్మాదాయ సంస్థలు దేవాలయాలు గురుద్వారాలు మసీదులు, శ్మశానాలు పరిమితుల శాసనంనుండి మినహాయించవలసి యున్నాయి, అయితే హోటళ్ళు సినిమా థియేటర్లు షాపులు, కుటీరాల వంటి ఆస్తి మినహాయించరాదు

భువనగిరి సమీపంలో వైమానికదళ విమానం కూలిన సంఘటన

హైదరాబాద్ సెప్టెంబర్ 22 (పి టి ఐ)

ఇక్కడికి 60కిలోమీటర్ల దూరంలో భువనగిరి సమీపంలోని ఆరూరు గ్రామం వద్ద భారత వైమానికదళ శిక్షణ విమానం నేటి మధ్యాహ్నం కూలిపోయింది విమానంలో ఉన్నవారి సంఖ్య తెలియదుకాని అందరూ మరణించారు

టాంజానియా, ఉగాండా మధ్య రాజీసాధనకు కెన్యట్టా అంగీకారం

లండన్, సెప్టెంబర్ 22 (ఎ పి)

యుద్ధ చర్యలకు స్వస్తి చెప్పవలసినదిగా ఉగాండా టాంజానియాలకు వచ్చ జెప్పడానికి కెన్యా అధ్యక్షుడు జోమో కెన్యట్టా అంగీకరించినట్లు తెలుస్తున్నది

టాంజానియా ఉత్తర ప్రాంతంలోని మవారికా పట్టణంపై ఉగాండా విమానం ఒకటి నేటి ఉదయం దాడి జరిపినదని ఆ దాడిలో ఇద్దరు మరణించారని 17 మంది గాయపడ్డారని వార్తలు వచ్చాయి అధికార ప్రతినిధి చెప్పినట్టు రాయిటర్ విలేకరి వ్రాస్తున్నారు

ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజీనామా

న్యూఢిల్లీ సెప్టెంబర్ 22 (పి టి ఐ)

ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎస్ పి సేన్ తమ పదవికి రాజీనామా చేసినట్టు అధికారికంగా తెలిసింది

విధాన సంబంధమైన విషయాలపై విభేదాలు ఉత్పన్నమైన కారణంగానే ఆయన రాజీనామా చేసినట్టు తెలుస్తున్నది

అద్భుతశక్తుల ప్రదర్శనకు మంత్రవేత్త సంసిద్ధత

బొంబాయి, సెప్టెంబర్ 22 (యుఎన్ఐ)

అలౌకికమైన అద్భుత శక్తులున్నట్టు రుజువు చూపిస్తానని మహారాష్ట్ర ఆధ్యాత్మికవేత్త శ్రీ పి ఎస్ తీర్థకర్ సవాళ రేవనలిస్తు వంపు అధ్యక్షుడు దాక్టర్ అహంద కోపూర్ ఇచ్చిన సవాలును స్వీకరిస్తూ వక్కటించారు

శ్రీ తీర్థకర్ వయస్సు 55 సంవత్సరాలు అయిన తానాజిలాలోని భయాందర్ నివాసి

మానవులు ఉండేచోట ఎక్కడైనా అలౌకికమైన అద్భుత శక్తులుంటాయని నిరూపించి చూపిస్తానని శ్రీ తీర్థకర్ అన్నారు

కేరళలో జన్మించి వసుతం నిజాం రాజ్యంలో ఉంటున్న డాక్టర్ కోపూర్ సెప్టెంబరు 15 న కొల్హాపూర్‌లో మాట్లాడుతూ అలౌకికమైన అద్భుత శక్తులున్నట్టు నిరూపించగల వారికి లక్ష రూపాయలు బహుమతి ఇచ్చివేసి తాను అనాథ శరణాలయంలో చేరతానని సవాలు చేసారు

తాను డాక్టర్ కోపూర్ సవాలును డబ్బుకోసం స్వీకరించలేదని ఆధ్యాత్మిక శక్తులను డబ్బుతో నిలువకట్ట లేదని శ్రీ తీర్థకర్ అన్నారు

మొదటిలో పోలీసాఫీసరు అయిన శ్రీ తీర్థకర్ ఈ విషయంపై ఇటీవల గుణం ప్రసాదు తాను ఉన్న ఎపార్టమెంటు తలుపు కేవలం యాదృచ్ఛికంగా ఒక అపరిచిత వృద్ధునిపై మంత్ర విద్య నేర్చుకున్నానని ఆయన చెప్పారు

ఆయన ఒక మాజీ పరిశ్రమోద్యోగి వివాహితుడు ఆందరివలెనే మామూలు జీవితం గడుపుతున్నారు ఇప్పుడు ఆధ్యాత్మికరంగంలో కృషి చేస్తున్నారు

తాను ఇప్పటికి 249 దయ్యాలను మనుషుల శరీరాలనుండి పారదోలానని 1150 కుటుంబాలను చేతబడి నుండి గాలనుండి కాపాడానని మూడు కూతుళ్లతో పోరాడానని అన్ని సందర్భాలలోనూ తనకు విజయం లభించినదని శ్రీ తీర్థకర్ వక్కటించారు

ఎక్కువ శక్తులు 21 రోజుల లోపల తాను ఏ శక్తులనైనా తుదముట్టగలిగానని ఆయన అన్నారు

డాక్టర్ కోపూర్ వక్కటన పై బ్యాట్మాన్ సరిగా గుర్తుంచుకుంటుందు నిముషాలలో మంత్ర విద్య నేర్చుకొన్నానని 51 ఏళ్ళు అక్షరాలు లేదని ఆయన అన్నారు అందులో పరిశోధించవలసిందేమీలేదని చేయవలసింది సాధన అని ఆయన అన్నారు

ఆధ్యాత్మిక శక్తులు సంపాదించడానికి భక్తి పేరు కర్మయోగాలతోపాటు పూర్ణ విద్యా సంతో క్రమపద్ధతిలో మంత్ర యోగాని కూడా సాధన చేయాలని ఆయన అన్నారు

నిత్యావసర వస్తువుల సరఫరాపై 30వ తేదీన ముఖ్యమంత్రుల చర్చ

కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానం అమలుకు గైకొనవలసిన చర్యలపై పరిశీలన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 22 (యు ఎన్ ఐ, పి టి ఐ)

దేశమంతటా చౌకదుకాణాలు నెలకొల్పి ఈ దుకాణాలద్వారా నిత్యావసరవస్తువులు సరఫరా చేయడానికి గైకొనవలసిన చర్యలను గురించి ధరల పెరుగుదలను నిరోధించడానికి గైకొనవలసిన చర్యలను గురించి తగు కార్యక్రమాన్ని రూపొందించడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తమ పార్టీకి చెందిన ముఖ్యమంత్రుల సమావేశం ఈనెల 30వ తేదీన ఇక్కడ ఏర్పాటు చేసినది

బియ్యము, గోధుమలు చక్కెర వంట నూనెలు కిరసనాయిలు, పప్పులు, నత్తులు బ్యాటరీలు టెలు నందులు మొదలగు నిత్యావసరి వస్తువులను చౌక దుకాణాలద్వారా సరసమైన ధరలకు సరఫరా చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈనెల 12వ తేదీన ఆమోదించిన ఒక తీర్మానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరినది

ఈ తీర్మానంమేరకు నిత్యావసర వస్తువుల సరఫరా సరఫరాకు సంబంధించిన సమస్యను చర్చించి తగు కార్యక్రమాన్ని రూపొందించడానికి పార్టీకి చెందిన ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేస్తారు

ఈ సమావేశంలో జరిగిన చర్చలు ప్రతిపాదికగా సిద్ధంచేసిన నివేదికను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఎప్పేనెల 4వ తేదీన పరిశీలిస్తుంది

ఏది ఏమయినా వచ్చేనెల తొమ్మిది, పదవ తేదీలలో అహ్మదాబాద్ గాంధీనగరులో ఏ ఐ సి సి సమావేశం జరిగే నాటికి నిర్దిష్టమైన కార్యక్రమం రూపొందించే పని పూర్తవుతుందని ఆశిస్తున్నారు

పార్లమెంటు సభ్యుడు సి. సి. దేశాయి మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22 (పి టి ఐ)

పార్లమెంటు సభ్యుడు మాజీ దౌత్యాధికారి శ్రీ సి సి దేశాయి నేడిక్కడ మృతి చెందారు

ఆయన వయస్సు 72 సంవత్సరాలు ఆయనకు తారంగోజులక్రింద గుండెనొప్పి రాగా వెలింగ్టన్ ఆసుపత్రిలోచేర్పారు గత రెండురోజులనుండి పరిస్థితిమెరుగుగా ఉన్నప్పటికి అకస్మాత్తుగా ఆయన ఆరోగ్యం క్షీణించడం వల్ల మృతి చెందారు

శ్రీ రంగూలాల్ చునీలాల్ దేశాయికొంతకాలం ప్రభుత్వోద్యోగంచేసారు దౌత్యాధికారిగా కూడా పనిచేశారు ఆయన పారిశ్రామికవేత్త గుజరాతులోనినవ్‌సారీ కాంగ్రెస్ నియోజకవర్గంనుండి లోక్‌సభకు ఆయన ఎన్నికైనారు

అంతకుముందు ఆయన స్వతంత్ర పార్టీ అభ్యర్థిగాలోక్‌సభకు ఎన్నికైనారు 1971వ సంవత్సరంలో ప్రతిపక్షకాంగ్రెస్ టికెట్టుపై ఎన్నికైనారు పార్టీనాయకత్వంలోవిభేదాల వల్ల ఆయన కొన్నాళ్ళక్రితం పార్టీకి రాజీనామాచేసి ఇండిపెండెంటు సభ్యులుగా ఉన్నారు

విజయవాడ - మద్రాసు ఆర్. టి. సి. బస్సులు

హైదరాబాద్ సెప్టెంబర్ 22

విజయవాడనుండి మద్రాసువెళ్ళ బస్సు మద్రాసు నగరంలోని టి-నగర్ బస్ స్టాండ్‌వరకు వెడుతుంది.

తుపానువల్ల గంజాంజిల్లాలో విశాల ప్రాంతాల జలమయం

భువనేశ్వర్ సెప్టెంబర్ 22 (యు ఎన్ ఐ)

భారీవర్షంతో కూడిన తుపానుమూలంగా ఒరిస్సా తీరంలో గంజాం జిల్లాలో విశాల ప్రాంతాలు జలమయమైనవి ఇళ్ళు రోడ్లు విద్యుచ్ఛక్తిసంబంధాలు టెలిఫోన్, టెలిగ్రాఫ్ సంబంధాలు కూలిపోయినవి వేలకొద్ది పశువులు కొట్టుకుపోయినవి ఒక వారి తుపాను దెబ్బతగిలి పన్నెండు రోజులయినాగడిచి దోలేదో నేడు తిరిగితే పాలకానికి తుపాను మప్పు దాపురించినది

టెలిఫోన్ సౌకర్యాలు దెబ్బతిన్నాయి కాబట్టి నష్టం గురించి వెంటనే అంచనా వేయడం సాధ్యంకాదనిగంజాం జిల్లా కలెక్టర్ చెప్పారు

నదుదం మట్టం పెరుగుతున్నదనీ గోపాల్‌పూర్ చత్రపూర్ పట్టణాలతో టెలిఫోన్ సంబంధాలు దెబ్బతిన్నాయని ఈ పట్టణాలకు విద్యుచ్ఛక్తి నిలిచిపోకూడదు నిలిచి పోయినదనీ, బరంపురం పట్టణానికి కూడా విద్యుచ్ఛక్తి సరఫరా నిలిచిపోయిందని ఆయన చెప్పారు

ప్రాణ నష్టం సంభవించిన సంగతి మీమీ అందలేదనీ, ఆస్తి నష్టం కూడా పెద్దగా ఉండదని తాను ఆశిస్తున్నానని

ఏది ఏమయినా ప్రభుత్వ ముందుగా గతి తర్కలు గైకొంటున్నవనీ ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పతి నేడు ఇక్కడి పత్రికా విలేకరులకు చెప్పారు.

స్వరణ్ సింగ్ న్యూయార్క్ ప్రయాణం నేటికి వాయిదా

న్యూఢిల్లీ సెప్టెంబర్ 22 (యు ఎన్ ఐ)

ఇరాకు చెడిపోయి విమానం లయలు దేరడం కొన్ని గంటలసేపు ఆలస్యంకావడంతో విదేశ గమంత స్వరణ్ సింగ్ తన న్యూయార్క్ ప్రయాణాన్ని రేపటి దానికి వాయిదా వేసుకున్నారు

శుక్రవారం సాయంత్రం ఢిల్లీ నుండి బయలుదేరవలసిఉన్నది

ఇరాకు నుండి వచ్చిన విమానం లయలు దేరడం కొన్ని గంటలసేపు ఆలస్యంకావడంతో విదేశ గమంత స్వరణ్ సింగ్ తన న్యూయార్క్ ప్రయాణాన్ని రేపటి దానికి వాయిదా వేసుకున్నారు

శుక్రవారం సాయంత్రం ఢిల్లీ నుండి బయలుదేరవలసిఉన్నది

ఉగాండా నుండి వెళ్ళిపోవడానికి 48 గంటుల వ్యవధి

ఆసియా దేశాలవారికి ఆదేశం

లండన్ సెప్టెంబర్ 22 (రాయిటర్)

టిటిఎ ప్యాసిపోర్టులపై ఉగాండాలో ఉన్న 55వేలమంది ఆసియా దేశాలవారు 48గంటలలోగా దేశంవదలి పోవాలని ఉగాండా ప్రభుత్వం నేడు ఆదేశించింది

ఉగాండానుండి వెళ్ళిపోవడానికి వారు విముఖంగా ఉన్నారనీ, 48 గంటలలోగా వారికి వ్యవధి ఇస్తున్నామనీ ఉగాండా ప్రభుత్వం తెలిపింది

బస్సుచార్జీల హెచ్చింపు సమస్యపై నగరంలో విద్యార్థుల ఆందోళన

లాఠీచార్జీలో అరుగురికిగాయాలు : పది మంది అరెస్టు

(అం దర్శామి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 22

బస్సు రేట్లను పెంచినందున ఆక్షేపణ తెలపడానికి పిటిఆలీలో సమావేశమైన విద్యార్థి ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు నేడు లాఠీచార్జి జరపగా ఆరుగురు విద్యార్థులు ఒక తీవ్రంగా గాయపడినారు

నగరంలోని వివిధ కళాశాలలు జూనియర్ కళాశాలలు హైస్కూళ్ళ విద్యార్థులు గతరాత్రి సమావేశమై బస్సుచార్జీలు పెంచడంకు నిరసనగా తరగతులు బహిష్కరించాలని నిర్ణయించారు

నేడుకొన్ని విద్యాసంస్థలలోవిద్యార్థులు తరగతులు బహిష్కరించడాన్ని చేపట్టారు అప్పటికే అక్కడ ఉన్నారు విద్యార్థులుకాస్త ఉన్నట్టుండి ప్రదర్శనగా బయలుదేరి నగరంలోని వివిధ ప్రాంతాలలో పోలీసులతో దెబ్బలాడుకున్నాయి

పోలీసులు లాఠీలతో అదుపులోకి తీసుకున్నారు అబిడ్స్ రోడ్డు, పిటిఆలీ వద్ద పట్టు గొలిగూడా, కాలేజీవద్ద విద్యార్థులు రాళ్ళు రువ్వినట్టు సమాచారం అక్కడ జరిగాయి రాళ్ళు రువ్వడంవల్ల ఒక ఇన్స్పెక్టరు, ఒక మహిళతోసహా ఇద్దరు ప్రయాణీకులు గాయపడినారని పోలీసువర్గాలతెలిపాయి,

నేటి ఉదయంమంది నగరంలోని వివిధ రోడ్డుమీదలు విద్యాసంస్థలవద్ద పోలీసు దళాలు ఉండారు పోలీసులతో ఏలాలు నగరంలోని అన్ని ప్రధానరహదారులలో గస్తీ

(మిగతా 2వ పేజీలో)

పార్టీ వ్యవహారాలపై కాంగ్రెస్ అధ్యక్షునితో ఇస్రాయిల్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22 (పి టి ఐ)

ఆంధ్ర ప్రదేశ్‌లోని కాంగ్రెస్‌పార్టీ వ్యవహారాల గురించి పి. సి సి అధ్యక్షుడు ఇస్రాయిలితో కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌దయాళ్‌శర్మ నేడు చర్చలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో నవంబరులో జరగనున్న పార్టీ ఎన్నికలకు సంబంధించిన విషయాలు చర్చకు వచ్చాయి ఆ ఎన్నికలలో అనుసరించవలసిన విధానాన్ని గురించి డాక్టర్ శర్మను ఇస్రాయిలీ సూచనలు కోరారు పార్టీ ఎన్నికలలో పాలొనడానికి రెండు సంవత్సరాలుగా పార్టీ సభ్యులు ఉండాలనే నిబంధనవల్ల రాష్ట్రంలో చిక్కు పరిస్థితి ఏర్పడుతున్నది

1971 వ సంవత్సరంలో పార్టీలోకి సభ్యులను చేర్చుకోకపోవడం కాంగ్రెస్‌లో తెలంగాణ పరిషత్ సభ్యులుపోరి ఇ కా రెండు సంవత్సరాలు కాకపోవడంవల్ల ఆ నిబంధనను మినహాయించాలని శ్రీ ఇస్రాయిల్ కోరారు

ఈ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానవర్గం తన నిర్ణయాన్ని శ్రీ ఇస్రాయిల్‌కు తరువాత తెలుపుతుంది

శ్రీ జి చొక్కారావు నేడు ప్రధాని ఇందిరాగాంధీతో సమావేశమై రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితి గురించి చర్చించారు

రక్షణమంత్రి జగజీవన్‌రామ్ విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్‌లతో కూడా ఆయన చర్చలు జరిపారు

సింప్సన్ గ్రూపు కంపెనీల కార్మికుల సమ్మె విరమణ

మదరాసి సెప్టెంబరు 22 (యు ఎన్ ఐ)

సింప్సన్ గ్రూపు కంపెనీలయజమానులు కార్మికుల మధ్య నేడు ఒప్పందం కుదరడంతో మూడునెలలనుండి కొనసాగుతున్న వివాదం అంతమైనది ఈనెల 25 నుండి సింప్సన్ గ్రూపు కంపెనీల పనివారలు డ్యూటీలో చేరుతున్నారు

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం కరుణానిధి సమక్షం పాతికదికగా జరిగిన త్రైపాక్షిక సమావేశంలో యజమానులు కార్మికుల మధ్య ఒప్పందం కుదిరినది ఈ ఒప్పందాన్ని అనుసరించి సస్పెన్షన్‌లో ఉన్న 370 మంది కార్మికులకు మేనేజిమెంటువారు పూర్ బేసిక్ వేతనాన్నికరువు భత్యాన్ని ఇవ్వాలి సస్పెన్షన్‌లో ఉన్న 184 మంది కార్మికులపై మేనేజిమెంట్ చేసిన ఆరోపణల దర్యాప్తును 45 రోజులలో పూర్తి చేస్తారు

లెవీ చక్కెర ధర కిలో రెండురూపాయలు చేసే సూచన

లూధియా, సెప్టెంబర్ 22 (పి టి ఐ)

దేశమంతటా లెవీ చక్కెరధరను కిలో రెండురూపాయలుగా నిర్ణయించ వలసిందిగా కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి ఎ.టుడీప్ అలీ అహ్మద్ నేడు ఇక్కడ చెప్పారు.

రాష్ట్ర ప్రణాళికా సంఘాలకు కేంద్ర సహాయం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 22 (పి టి ఐ)

రాష్ట్రస్థాయి ప్రణాళికా రచనా యంత్రాంగాలను పటిష్టం చేయడానికయ్యే వ్యయంలో మూడింట రెండువంతులమేరకు కేంద్రం సహాయం చేస్తుంది

రాష్ట్రస్థాయి ప్రణాళికా రచనా యంత్రాంగాలను సువ్యవస్థీకృతంగా నడిపించడానికి నిర్ణయం గైకొన్నారు

ఆధునిక ప్రధానమైన ప్రణాళికాశాస్త్రాలను వ్యవస్థీకరించడానికి, సమన్వయతమైనకేంద్ర ప్రణాళిక రచనా సంస్థలను నెలకొల్పడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఫైనాన్స్ కమిషన్ రాష్ట్రాలకు సూచించింది

రాష్ట్రస్థాయి ప్రణాళికా సంఘాలలో ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి ఫైనాన్స్ మంత్రి సాంకేతిక నిపుణులు, ఉండాలని కమిషన్ సూచించింది.

మా 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని
నేడు మా ప్రత్యేకమైన
పురుషుల వస్త్ర విభాగాన్ని
ప్రారంభిస్తున్నామని తెల్పుటకు, మిమ్ముల ఆహ్వానించుటకు మేము సంతోషిస్తున్నాము
సమానత్వంకోసం సతమతమవుతున్న యీ రోజుల్లో పురుషులుకూడా ఫ్యాషన్ విషయంలో స్త్రీలతో వెనుకవడకూడదని మా అభిమతం
ఈ నూతన వస్త్రవిభాగంలో అత్యంత అధునాతనమైన సూటింగులు, షర్టింగులు, స్టయిలిష్, పుల్‌సన్ హాజరీల ప్రదర్శించి యున్నాము
ప్రారంభోత్సవ ఆఫర్ 80 గంటలు మాత్రమే
గొప్ప తగ్గింపు శ్రేణి
10% నుండి 25%
నిరాశ చెందక వెంటనే విచ్చేయండి
బాంబే బాజార్
పురుషుల విభాగం
ఆబిడ్ సర్కిల్, స్టేషన్‌రోడ్ హైదరాబాద్.

పంచాంగం

శనివారం, సెప్టెంబర్ 23

శ్రీ క్రోధి నామ సంవత్సర దక్షిణాయనము వర్షఋతువు భాద్రపద మాసము శుక్లపక్షము తిథి పాడ్యమి ఉదయం గం 9.07నిం॥ వరకు తదుపరి కృష్ణ పాడ్యమి ఉత్తర నక్షత్రం గం 1.50నిం॥ వరకు తర్వాత రేవతి వర్జ్యం మధ్యాహ్నం గం 12-48 నిం॥ నుండి గం 2-10 నిం॥ వరకు

ఉదయము ప్రయాణములకు ఉద్యోగ ప్రయత్నములకు, స్త్రీకుశలేషణకు, క్షౌరంగ సంబంధ విషయములకు, గృహప్రవేశమునందు మాట్లుకు, వ్యాపార సంబంధ విషయములకు శుభము

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపార ఒప్పందములకు గృహములు భూములు కొనుగోలు చేయుటకు, ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు స్త్రీకుశలేషణకు, అహారంగ సత్రజకు, శుభము

వ్యాపారరహస్యం:- వెండి బంగారములు, స్థానము, పేర్లు దర హెచ్చును నూనెలు నూనెగింజలు, వతి, ఆనపనార యధాతథముగా నుండును

ఆంధ్రభూమి

శనివారం, 23 సెప్టెంబర్ 1972

కరువులో ఉన్నవీ, లేనివీ

ఉభయులూ భార్యభర్తాయుతులైన కాంగ్రెస్ నాయకులు; పార్లమెంటు సభ్యులు;- అతిథియోక్తులతో మాటాడే అవసరం వారికి లేదు;- మనరాష్ట్రంలో కరువు పరిస్థితులను వ్యయంగా పరిశీలించడానికి ఢిల్లీ అగ్రనాయకులు పంపిస్తే వచ్చారు;- రాయలసీమలోనూ తెలంగాణాలోనూ, పరిధిగా పర్యటించారు;- తాము విన్నవీ కన్నవీ యథాతథంగా వివరించారు;- కరువు సహాయక కార్యక్రమాలలో నిజంగా ఉన్నవీ, నిజంగా లేనివీ తెలియజేశారు;- "తక్షణం కావలసిన సహాయంతో పోల్చితే యింతవరకూ రాష్ట్రప్రభుత్వం అందించగల్గినది సముద్రంలో నీటిబిందువులాంటిది." అన్నారు

"ఈహించినదానికంటె దారుణంగా ఉన్నాయి పరిస్థితులు" అని బాధపడ్డారు:- హృదయవిదారకాంశాలు కొన్నింటిని పేర్కొన్నారు:- పర్యటించిన గ్రామాలలో కుమ్మరివాళ్లను పలకరిస్తే, బాట్ల విన్నవించుకున్నగోడు:- "ఆకలితోమాడి పస్తు ఉటున్నాము:- చేసినకుండలు కొనేవాళ్లలేరు:- కొనడానికి డబ్బు ఉంటేగదా:- అంచేత తిండిలేక మాడిపోతున్నాము."

మంగలివృత్తిలో జీవించేవారిని అడిగితే "తినడానికి తిండి లేక మలమల మాడుతున్నాము:- గడ్డానికీ, కత్తిరింపులకూ ఎవరూ రావడం లేదు:- ఎవరిచేతుల్లోనూ గుడ్డిగవ్వలేదు:- కూలి పనులు దొరకవు "

కర్నూలుజిల్లాలో కొన్ని హరిజనవాడలవారిని, "మీకు తిండి దొరుకుతున్నదా"అని ప్రశ్నవేస్తే, "మూడురోజుల్లో రెండు సార్లు మాత్రమే తింటున్నాము." అంటూ మొరపెట్టుకున్నారు

నిజమా:- యథార్థంగా అలాగే ఉందా:- పట్టణాలలోని సమాగరికులూ, గ్రామాలలో నేడు ఎంతటి కటిక దరిద్రం తాండవిస్తున్నదో ఊహించలేని నీడవట్టు మనుషులూ, పేదరికం తెచ్చిపెట్టే ఆకలిబాధ తెలియని అదృష్టవంతులూ ప్రశ్నలు వేస్తారు:- ఆశ్చర్యపోతారు--యిలాంటి మాటలు యింకెవరైనా— అంటే ప్రతిపక్షాలవారో, పత్రికావిలేకరులో— చెపితే అతిథియోక్తులక్రింద జమకట్టి మందలించడానికి వీలుంటుంది:- ప్రజలలో క్రయాంధోళనలు కలిగించే పుకార్లూ, అసత్యాలూ ప్రచారంచేసే వారిగా పరిగణించి, హెచ్చరించడానికి వీలుంటుంది:- కాని గోరంతలు కొండంతలు చేసి చెప్పవలసిన అగత్యం ఆ యిద్దరు కాంగ్రెస్‌పార్టీ పార్లమెంటు సభ్యులకూ లేదు:- పైగా అధికార పార్టీకి చెందినవారు కనుక అందరికంటె ఎక్కువ నిగ్రహంతో వివరిస్తారు:- పోనీ, స్థానికులు కనుక, తమ ప్రాంతాలలో రాజకీయంగా ప్రజల్ని ఆకర్షించి, ఆర్భాటం చేస్తున్నారా అంటే, అదీ కాదు:- వారు మనరాష్ట్రంవారు కారు:- పొరుగు రాష్ట్రాల నుండి వచ్చారు

రాష్ట్రప్రజలు వారికి కృతజ్ఞతలందచెయ్యాలి:- కనీసం యథార్థాలను నిర్భయంగా బాటి చెప్పారు:- సహాయ కార్యక్రమాల తీరుతెన్నులు వలుగురూ తెలుసుకునే అవకాశం కల్పించారు:- కరువు బాధితుల సహాయానికి 28 కోట్ల రూపాయలు దాలవనీ కనీసం 50 కోట్లు అవసరమనీ ప్రకటించారు:- అవీ వాయిదా పద్ధతిలో యిస్తే లాభంలేదు:- ఒకేసారి అందచెయ్యాలి;- లేదా పరిస్థితి యింకా విషమిస్తుందన్నారు:- వారి సిఫార్సుద్వారా కేంద్ర సహాయం అంత భారీగా రాకపోవచ్చును;- ఇద్దరు సభ్యులూ కనీసం, మన ప్రజలకు నైతికధైర్యం యిచ్చారు

తెలంగాణా జిల్లాలలో కలెక్టర్లు కేవలం వెనుకటి కేటాయింపులో శేషించిన కార్యక్రమాలను నిర్వహిస్తూ కాలక్షేపం చేస్తున్నారట:- ప్రతి జిల్లాకూ ఒక కోటి రూపాయలు పెట్టుబడితో పథకాలు ప్రారంభించి నిధులు కేటాయించి నిధులు మంజూరుకాలేదు:- డబ్బుకోసం ఎదురు చూస్తున్నారు:- ప్రధాని శ్రీమతి గాంధీ యిటీవల ప్రకటించిన 28 కోట్ల రూపాయల సహాయ వ్యవహారం ప్రస్తుతం ఏ పట్టంలో ఉందోగాని, యింత వరకూ జిల్లాలకు డబ్బు అందలేదు:- దానికోసమే నిరీక్షిస్తున్నారు

వాగ్దానంచేసిన నిధులు రాకపోవు:- ఏనాటికైనా వస్తాయి:- ప్రస్తుతం మార్గమధ్యంలో ఎక్కడో ప్రభుత్వయంత్రాంగం పద్మవ్యూహంలో యిరుక్కున్నాయి;- ఐతే, నిధులు వచ్చేలోపున కరువుబాధితులగతి ఏమిటి?- యుద్ధం సంభవిస్తే ప్రభుత్వ యంత్రాంగం ఎంత అత్యవసరంగా చురుగ్గా క్షణం కాలవిలంబనం లేకుండా పనిచేస్తుందో, అటువంటి దీక్షతో, శీఘ్రగమనంతో, చకచకా వ్యవహరించి, సహాయకార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు పాలకులు పదేపదే అభయమిచ్చారు:- మాటలు కోటలు దాటుతున్నాయి, చేతలు మాత్రం గడప దాటడంలేదు

గ్రామీణ ప్రాంతాలలో ఉపాధిలేక అలమటిస్తున్న వ్యవసాయ కూలీలకూ, ఆర్థికస్తోమతలేని రైతులకూ, ఉపాధి కల్పించే కార్యక్రమాలు అవసరమైన మేరకు ఎక్కడికక్కడ ప్రారంభించాలని కలక్టర్లకు తాకీదులు పంపించినట్లు ప్రభుత్వం ప్రకటించింది:- ఐతే, వర్యటించిన ఇద్దరు పార్లమెంటు సభ్యుల కథనం కొంచెం భిన్నంగా ఉంది;- పనులు సడుస్తున్నచోట కూలీలకు రెండు వారాలకొకసారి కూలిడబ్బులు ముట్టచెపుతున్నారట;- ఏరోజుకూలీ అదేరోజు సాయంత్రానికి యిచ్చివెయ్యాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ఆదేశించినప్పటికీ, గ్రామీకులకు రోజు కూలీ దొరకడం లేదట - అసలు కరువు నివారణ పనులు నిర్వహించడంలో ఉద్దేశ మేమిటి?- తిండితిప్పలులేని నిర్భాగ్యులను ఆదుకోవడానికేకదా:- పథకాలు రోజులదాకా నిలబడగల్గేశక్తి ఉంటే సర్కారువారి రోజు కూలీకి ఎందుకొస్తారు? రెండు వారాలపాటు గాలి తిని బతకాలా?- ఇలాంటి అన్యాయం చేస్తున్న ప్రభుత్వాధికారులను ప్రశ్నించే నాధుడు లేడు;- "స్పష్టమైన సంఘటనలు మా దృష్టికి తెస్తే దర్యాప్తు జరిపిస్తాము"- అంటుంది ప్రభుత్వం;- ఆ పని ఎవరు చెయ్యాలి?- ఇంతకూ ఎవరి దృష్టికి తీసుకురావాలి?- దర్యాప్తు పూర్తయ్యేతాకా కూలీల సమస్య అలాగే ఉండదూ?

కొన్ని ప్రాంతాలలో ఒక స్కీము పూర్తిచేశాక, యింకొక పని ప్రారంభించడం లేదనీ, కూలీలు యథాప్రకారం పనిలేకండా తిరుగుతున్నారనీ, పార్లమెంటు సభ్యులు కళ్ళారా చూసి చెప్పారు; ఎంతటి విపన్న సమయం వచ్చి పడినా సరే, మన ప్రభుత్వ యంత్రాంగం నడవడిక మారదు;- దుర్నిమిత్తాలను గమనించడానికి నిరాకరిస్తుంది.

'నేటి పరిస్థితులలో రాజీమార్గమే శరణ్యం'

నిర్మాణకృషిలో పాల్గొనాలని ప్రజలకు వి. బి. రాజు విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (ఎంఎన్)

మారుతున్న పరిస్థితులను అర్థంచేసుకొని "దేశ పునర్ నిర్మాణకృషిలో పాలు పంచుకోవాలని" పార్లమెంటు సభ్యుడు శ్రీ వి బి రాజు నేడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు

ఎదురీతవల్ల లాభం ఉండదనీ దానికిది సమయం కాదనీ రాజీమార్గం అవలంబించి అన్ని సమస్యలను పరిష్కరించుకోవడానికి పూనుకోవాలని ఆయన సూచించారు

ఐక్యకార్యాచరణ సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనడానికి విదేశాలకు మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ బాయకత్వాన త్వరలో బయల్దేరనున్న భారత పతినిధి వర్గంలో సభ్యులుగా శ్రీ వి బి రాజు ఎంపికను పురస్కరించుకొని ఆయనకు వీడ్కోలు సందర్భంలో నేడు ఇక్కడ వంటాయతీరాజ్ మంత్రి శ్రీ టి హయగ్రీవాచారి అధ్యక్షతన సభ జరిగింది

ప్రస్తుత నాయకత్వం మనదేశ పతిష్ఠను ఇనుమడి పజేసిందనీ ఆసియాలో మన దేశానికి ముఖ్యమైన స్థానం లభించినదనీ ఈ పతిష్ఠను కాపాడుకోవడం ఎంతైనా అవసరమని శ్రీ వి బి రాజు అన్నారు

శ్రీ వి బి రాజు దేశానికి చేసున్న సేవను లాల్బహదూర్ శాస్త్రి కార్యక్రమంలో శ్రీ టి అంజయ్య ఉగ్గడిస్తూ సమితిపక్షాన, పతినిధి వర్గంలో సభ్యులుగా ఆయనను నియమించడం ఆంధ్ర పదేశకు గర్వకారణమని అన్నారు

రంగారావు శాఖామంత్రి శ్రీ పభాకర్ రెడ్డి ఆర్థిక శాఖామంత్రి శ్రీ దగదమంతరావు, మార్కెటింగ్ శాఖామంత్రి శ్రీ డి మునిస్వామి, దేవాదాయ శాఖామంత్రి శ్రీ మూర్తి రావు, ఆబ్కారీ శాఖామంత్రి శ్రీ మహేందర్ నాథ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు

పార్టీయ సభ్యుడు ఉపాధ్యక్షుడు శ్రీ రహమత్ అలీ వందన సమర్పణ చేశారు

డిండిలో ఆరోగ్య కేంద్రం

దేవరకొండ, సెప్టెంబర్ 22

దేవరకొండ పంచాయతీసమితి తోనే డిండి గ్రామములో త్వరలోనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రారంభింపబడును పంచాయతీసమితి తరపున 50 వేల ఖర్చుతో భవనం సమకూర్చబడినది డిండి ప్రాథమిక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎంకట్రి శంకర్ రయ్య ఐదువేల రూపాయలు విరాళమిచ్చారు.

స్టెర్లింగ్ నిలువలపై సక్రమమైన రాబడికి ఇండియా అర్హత

కామన్‌వెల్తు దేశాల ఆర్థికమంత్రుల సమావేశంలో వై. బి. చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 22 (పిటిఐ)

కామన్‌వెల్త్ దేశాలలో స్టెర్లింగ్ నిలువలున్న ఇండియావంటి దేశాలు తమ నిలువలకు తగినరీతిలో లాభాలని లభింపజేసేటటువంటి న్యాయమైన విత్త లండన్‌లో కామన్‌వెల్త్ దేశాల ఆర్థిక మంత్రుల సమావేశంలో మన కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై బి చవాన్ చెప్పారు

పరివర్తనీయంగా స్టెర్లింగ్‌కు ఇచ్చినవరలో ఇనుమన్న ప్రాధాన్యతను ఇక పై క్రమక్రమంగా రద్దు చేయాలని పిటన్ ఇటీవల నిర్ణయించిన సందర్భంగా శ్రీ వై బి చవాన్ పై మాటని చెప్పారు

స్టెర్లింగ్ ప్రాధాన్యత పూర్తిగా రద్దయేలోగా అటి మార్కెట్ పరిస్థితులను నిర్ణయించి సమ్మతమైన పాలసీ పథకాలను అభ్యసించి కూడా ఆయన సూచించారు

కామన్‌వెల్తు దేశాల ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి విదేశాలకు మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ బాయకత్వాన త్వరలో బయల్దేరనున్న భారత పతినిధి వర్గంలో సభ్యులుగా శ్రీ వి బి రాజు ఎంపికను పురస్కరించుకొని ఆయనకు వీడ్కోలు సందర్భంలో నేడు ఇక్కడ వంటాయతీరాజ్ మంత్రి శ్రీ టి హయగ్రీవాచారి అధ్యక్షతన సభ జరిగింది

ప్రస్తుత నాయకత్వం మనదేశ పతిష్ఠను ఇనుమడి పజేసిందనీ ఆసియాలో మన దేశానికి ముఖ్యమైన స్థానం లభించినదనీ ఈ పతిష్ఠను కాపాడుకోవడం ఎంతైనా అవసరమని శ్రీ వి బి రాజు అన్నారు

శ్రీ వి బి రాజు దేశానికి చేసున్న సేవను లాల్బహదూర్ శాస్త్రి కార్యక్రమంలో శ్రీ టి అంజయ్య ఉగ్గడిస్తూ సమితిపక్షాన, పతినిధి వర్గంలో సభ్యులుగా ఆయనను నియమించడం ఆంధ్ర పదేశకు గర్వకారణమని అన్నారు

రంగారావు శాఖామంత్రి శ్రీ పభాకర్ రెడ్డి ఆర్థిక శాఖామంత్రి శ్రీ దగదమంతరావు, మార్కెటింగ్ శాఖామంత్రి శ్రీ డి మునిస్వామి, దేవాదాయ శాఖామంత్రి శ్రీ మూర్తి రావు, ఆబ్కారీ శాఖామంత్రి శ్రీ మహేందర్ నాథ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు

పార్టీయ సభ్యుడు ఉపాధ్యక్షుడు శ్రీ రహమత్ అలీ వందన సమర్పణ చేశారు

'స్థానం' పద్యాలు పాటలు నేడే రేడియోలో ప్రసారం

విజయవాడ, సెప్టెంబర్ 22

స్వర్గీయ స్థానం నరసింహారావు గానం చేసిన పద్యాలు పాటలు రికార్డులను శనివారం 23వ తేదీ రాత్రి 8 గంటలకు విజయవాడ రేడియో స్టేషన్‌నుండి ప్రసారం ఈ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీ పి. ఏ. కె రంగారావు వ్యాఖ్యాత

కాళేశ్వరరావు మార్కెట్‌లో అగ్నిప్రమాదం

విజయవాడ సెప్టెంబర్, 22 (పిటిఐ)

విజయవాడ పాతబస్టాండ్‌లో కాళేశ్వరరావు మార్కెట్ పక్కన కాయగూరలు విక్రయించే షెడ్డులో నేడు రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది అగ్ని మాపక దళం వెంటనే వచ్చి మంటలను ఆర్పివేసినది పాలనష్టమేమీ సంభవించలేదు యాభై వేల రూపాయల విలువగల కాయగూరలు వరకుకాగా వీటి అలువట్టు అంచనా వారాలకొకసారి కూలిడబ్బులు ముట్టచెపుతున్నారట;- ఏరోజుకూలీ అదేరోజు సాయంత్రానికి యిచ్చివెయ్యాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ఆదేశించినప్పటికీ, గ్రామీకులకు రోజు కూలీ దొరకడం లేదట - అసలు కరువు నివారణ పనులు నిర్వహించడంలో ఉద్దేశ మేమిటి?- తిండితిప్పలులేని నిర్భాగ్యులను ఆదుకోవడానికేకదా:- పథకాలు రోజులదాకా నిలబడగల్గేశక్తి ఉంటే సర్కారువారి రోజు కూలీకి ఎందుకొస్తారు? రెండు వారాలపాటు గాలి తిని బతకాలా?- ఇలాంటి అన్యాయం చేస్తున్న ప్రభుత్వాధికారులను ప్రశ్నించే నాధుడు లేడు;- "స్పష్టమైన సంఘటనలు మా దృష్టికి తెస్తే దర్యాప్తు జరిపిస్తాము"- అంటుంది ప్రభుత్వం;- ఆ పని ఎవరు చెయ్యాలి?- ఇంతకూ ఎవరి దృష్టికి తీసుకురావాలి?- దర్యాప్తు పూర్తయ్యేతాకా కూలీల సమస్య అలాగే ఉండదూ?

కొన్ని ప్రాంతాలలో ఒక స్కీము పూర్తిచేశాక, యింకొక పని ప్రారంభించడం లేదనీ, కూలీలు యథాప్రకారం పనిలేకండా తిరుగుతున్నారనీ, పార్లమెంటు సభ్యులు కళ్ళారా చూసి చెప్పారు; ఎంతటి విపన్న సమయం వచ్చి పడినా సరే, మన ప్రభుత్వ యంత్రాంగం నడవడిక మారదు;- దుర్నిమిత్తాలను గమనించడానికి నిరాకరిస్తుంది.

సదీ జలాల వినియోగానికి జాతీయస్థాయి ప్రణాళిక

ఐక్యరాజ్యసమితి నిపుణుల బృందం సూచన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 22 (యు ఎన్ ఐ)

దేశంలోని నదీజలాల వినియోగంపై జాతీయ స్థాయిలో పణాళిక అవసరమని జాతీయ నదీజలాల గ్రిడ్ పథకాన్ని ఆమోదించిన ఐక్యరాజ్యసమితి నిపుణుల బృందం సూచించింది

ఈ పథకాన్ని విజయవంతంగా అమలు జరిపటానికి నదీజలాలు జాతీయ సంపదగా ప్రభుత్వం ప్రకటించడం అవసరమని కూడా నిపుణుల బృందం సూచించింది

కేంద్ర, రాష్ట్ర మధ్య నదీజలాలను కేటాయింపులు చేయటంలోని బాధ్యతల నిర్వహణకై నూతనంగా నదీజలాల చట్టం కూడా చేయవలసి యున్నదని బృందం తెలియజేసింది

నదీజలాల పంపిణీలో సంబంధించిన కేంద్రమూ, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర సంస్థలు సభ్యులుగా బోర్డును ఏర్పాటుచేసి ఆ బోర్డు సూచనలపై నిర్ణయాలు తీసుకొనగల కేంద్ర సంస్థను ఏర్పాటు చేయాలని కూడా ఆ బృందం సూచించింది

నదీజలాల వినియోగం, ప్రణాళిక, నిర్మాణ పనులు నిదితీరులా నిర్ణయం ఇత్యాదిఅధికారాలు కేంద్రసంస్థకు ఉండాలనికూడా ఆ బృందం సూచించింది

నదీజలాల గిడ్ ఏర్పాటుకై ఈ సంవత్సరం ఆగస్టులో క్షేత్రపరిశీలన ప్రారంభించిన బీజాలని కేంద్రం యోచిస్తున్నది

ప్రస్తుతం గంగా, కావేరి నదులను కాలువలద్వారా కలపాలని సోవనది నర్మద, తపతి, గోదావరి, కృష్ణా నదులను కాలువలద్వారా కలపకూడదని ఈ జాతీయ నదుల గ్రిడ్‌ను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది

బహ్మపుత్ర-గంగానదులను కలపటం పద్మా నదిమీద బాణసాగరం కలపటం మహానదిలోని అదనపు జలాలను గంగా-కావేరి కాలువలలోనికి మళ్ళించటంకూడా ఈ ప్రణాళికలో ఉన్నాయి.

భారతీయుల పట్ల రష్యన్ ప్రేమాదరాలు

రాష్ట్ర విధానసభ స్పీకరు పి రంగారెడ్డి వివరణ

హైదరాబాదు, సెప్టెంబరు 22 (యుఎన్ఐ)

ఆంధ్ర పదేశ్ విధాన స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి నేడిక్కడ పతికా విలేకరులతో మాట్లాడుతూ సోవియట్ యూనియన్ సాధిస్తున్న అభివృద్ధి సమాజంలో శ్రమికుల తనను ముగ్ధుణ్ణి చేశాయన్నారు భారతీయులను రష్యన్లు ఎంతో ఆదరభావంతో చూస్తారని ఆయన తెలిపారు

శ్రీ రెడ్డి భారత-రష్యా మైత్రీపర్యటనలో భాగంగా రష్యాలో పర్యటించారు

నేడు ఇక్కడికి తిరిగివచ్చిన స్పీకరు శ్రీ రంగారెడ్డి విమానాశ్రయంలో మంత్రులు శాసనసభ్యులు భారత-రష్యా మైత్రి సంఘ కార్యనిర్వాహకులు స్వాగతం చెప్పారు

భారత-రష్యా మైత్రీ పర్యటనలో వారు రష్యాలో వివిధ స్థానాలలో అనగా మాస్కో, లెనిన్‌గ్రాడ్, కీవ్, ఖార్కోవ్ నగరాలలో ప్యాక్టరీలలో జరిగాయని అదేవిధంగా భారత దేశ సాంస్కృతిక రంగాలలోనూ మరి దేశ మంతటా కాలా ఉత్సాహంతో జరుగుతున్నాయని ఆయన అన్నారు

రష్యాలో చాలామందికి పెళ్ళిళ్ళు కాకపోవటం లేదని ప్రభుత్వ రంగాలు సంస్థ లాభదాయకంగా పనిచేస్తున్నాయని, ఎక్కువగా అంతా బస్సులలోనే ప్రయాణం చేస్తారని ఆయన తెలిపారు ఒక్క లెనిన్‌లోనే కాలాచోట్లకన్నిపుంటాయని, మంత్రులు హోటలు మాత్రం ఎక్కడా కన్పించలేదని ఆయన అన్నారు

శ్రీ రంగారెడ్డి కాబుల్, మ్యూనిక్ లండన్ నగరాలకూడా సందర్శించారు తమ పతినిధివర్గ సభ్యులు కాబూల్‌లో ఖాన్ అబుల్ గఫార్ ఖాన్‌ను కలుసుకున్నారని భారతదేశం గాంధేయ మార్గాన్ని దృఢభక్తితో అనుసరించడంలేదని సరిహద్దు గాంధీ తనతో అన్నారని వ్యక్తంచేశారని ఆయన తెలిపారు

రష్యాను చాలా కాలంగా కూటున్న పాకిస్తాన్ కలవలించే రోజు దగ్గరకు వచ్చినదనికూడా ఖాన్ అన్నారు

ఒలింపిక్ క్రీడలలో భారత పాకిస్తాన్ పోటీపోటీ జరుగుతుందనగా మన ఆటగాళ్ళను పోత్సహించడానికి పాకిస్తానీయులు వందల సంఖ్యలో వచ్చారుగాని భారతీయులు మాత్రం చాలా కొద్ది మంది వచ్చారని చెప్పడానికి నేను సంతోషిస్తాను అని శ్రీ రంగారెడ్డి అన్నారు

లాఠీచార్జీపై ఖండన

పోలీసులు నిరాయుధులైన అవరణలో ప్రవేశించి లాఠీచార్జీ జరిపిన సంఘటనను సిటీ కాలేజి విద్యార్థి సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎస్. రామకోటేశ్వర్ రావు, ఎస్ రెడ్డి నయక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు, యీ సంఘటనపై న్యాయవిచారణ జరిపించి దోషులను శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు

ఐక్య విద్యార్థి సంఘం వ్యతిరేక దళం విద్యార్థి కార్యకరణ సంఘం ఒక పత్రికా ప్రకటనలో సిటీ కాలేజి విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీచార్జీని పిరికిగా అభివర్ణించినది న్యాయవిచారణ జరిపి దోషులని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

సమ్మెకొనసాగింపునకు కార్యాచరణ సంఘం ఏర్పాటు చేసిన రేపు వరంగల్ 11 గంటలకు సిటీ కాలేజి అవరణలో సర్వసభ్య సమావేశం జరపాలని విద్యార్థులందరికీ విజ్ఞప్తి చేశారు.

వ్యాయామ సాయంత్రశాలల విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి కె రామలు, వరంగల్ బస్సు కార్మికుల హెచ్చింపును ఉపసంహరించుకోవాలని రవాణా మంత్రి కె పభాకర్‌రెడ్డికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు విద్యార్థులందరికీ బస్సులలో అర్థ టికెట్ కౌతుకమైతా కల్పించాలని ఆయన కోరారు

అనావృష్టి, నిరుద్యోగం, ధరల పెరుగుదలపై ప్రజలు మోరపరిస్థితిలో ఉన్నారు తరుణంలో బస్సు కార్మికుల హెచ్చింపు వ్యాయంకాదనినీ డాక్టర్ కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి సభ్యులు, జె యస్ పీరయ్య ఎస్ జగన్నాథం నవాబ్ మహమూది ఖానలు నేడొక పత్రికా ప్రకటనలో విమర్శించారు.

ఇంటర్మీడియెట్ విద్యార్థుల నిరాహార దీక్షల కొనసాగింపు

హైదరాబాద్ సెప్టెంబర్ 22

పరీక్షలో తప్పిన ఇంటర్మీడియెట్ విద్యార్థులు కోరుతున్నట్టు కనీసమార్కులు నిబంధనను రద్దుచేయడానికి ఇంటర్మీడియట్ బోర్డు నిరాకరించినప్పటికీ అనిలర్ కళాశాల విద్యార్థి నాయకులు రేపు సమావేశమై భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయిస్తారు

ఈ సమావేశం 23వ తేదీ సాయంత్రం 4 గంటలకు మోజంజాహి మార్కెట్ సమీపంలోని అలీ కాలేజీలో జరగుతుందని తెలంగాణా విద్యార్థిసమితి అధ్యక్షుడు శ్రీఖలీల్‌పాషా తెలియజేశారు

డి పి ఐ కార్యాలయంవద్ద నిరాహార దీక్షల కార్యక్రమం కొనసాగుతున్నది ఈ ఆందోళన ప్రారంభమై నేటికి ఎనిమిది రోజులైనది

అటవీశాఖ అధికారులపై లంబాడా స్త్రీల దౌర్జన్యం

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ, సెప్టెంబర్ 22

అడవి నుండి కంప దొంగిలించిన గోడియా లంబాడాను అరెస్టుచేసి కంప స్వాధీనం చేసుకోవాలని మంచిప్ప గ్రామం సమీపంలోని బహదూర్ తండా వద్దకు అటవీశాఖ అధికారులు వెళ్లగా లంబాడా స్త్రీలు వారిని అటకాయించి దౌర్జన్యంచేయబోయారు దానిపై విదిలేక అధికారులు తుపాకి కాల్పులు జరిపారు ఎవరికీ గాయాలు తగలలేదు లంబాడాలపైన, వారి స్త్రీలపైన పోలీసులు కేసు నిమిత్తం నేరం చేశారు.

భారతీయులకు అదనపు పంటల ద్వారా ధాన్యాలఉత్పత్తిలో తరుగు భర్తీకి అవకాశం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 22 (యు ఎన్ ఐ)

వర్షా రుతువు పంట కాలంలోనూ ఈ వసంత కాలంలోనూ అదనపు పంటలు సేయడంద్వారా ఖరీఫ్ పంటలో ఏర్పడే 180లక్షల టన్నుల తరుగును తగ్గించి పెరుగుతున్న వ్యవసాయోత్పత్తి వ్యవహారాలకు సంబంధించిన రాష్ట్రాల కమిషనర్లు అభిప్రాయపడ్డారు

ఈ అదనపు పంటలద్వారా సుమారు 140 లక్షల నుండి 160 లక్షల టన్నుల వరకూ అదనంగా ఉత్పత్తి కావచ్చని కమిషనర్లు అంచనా వేసారని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ కార్యదర్శి టి ఏ సింగ్ తెలిపారు ఆ కమిషనర్ల సమావేశం ఇక్కడ జరుగుతున్నది

ఆహార ధాన్యాల అవసరాలకు సంబంధించి వివిధ రాష్ట్రాలకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖచేసిన సూచనలజరుగుతున్న వృద్ధికి జరిపినంతలో సంతృప్తిగగుచున్నట్టు అయినా కొన్ని రాష్ట్రాలలో ఆశించినస్థాయిలో పెరుగుదల కనిపించలేదని ఆయన చెప్పారు

ఖరీఫ్‌పంట కాలంలో పండేగోధుమ సేకరణ తరగను వ్యవస్థీకరణలోనే పరిష్కరించగలదని ఆయన చెప్పారు

హెచ్.ఎ.ఎల్ కార్మికుని దీక్షా విరమణ

హైదరాబాద్ సెప్టెంబర్ 22

హెచ్ ఏ ఎల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ విశ్వేశం పాస్కో ఐదురోజులుగా పాగిస్తున్న నిరాహారదీక్షను విరమించారు

ఉద్యోగాలలో వృద్ధి-పదోన్నతి విషయంలో హేతుబద్ధమైన విధానం అనుసరించాలన్న కోర్కెను సాధించడానికి శ్రీ పాస్కో ఐదురోజులక్రితం నిరవధిక నిరాహారదీక్ష చేపట్టారు ఈ విషయంలో యూనియన్‌కు మేనేజ్‌మెంటు మధ్య అంగీకారం కుదిరినందువల్ల ఆయన దీక్ష విరమించారని యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ సూరి తెలియజేశారు

సికింద్రాబాద్ ఆడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ ముకుందన్‌ఉన్ని స్వయంగా ఇచ్చిన పత్రికా పకటనను తీసుకొని శ్రీ పాస్కో తన నిరాహారదీక్షను విరమించారు

ఆంధ్ర చేనేత సహకార కేంద్ర సంఘానికి పదిలక్షల రుణం

విజయవాడ, సెప్టెంబర్ 22 (పిటిఐ)

కరవు ప్రాంతంలో నేత పారిశ్రామికుల వద్ద నిల్వఉండిపోయినవస్త్రాలను కరీదుచేయడానికి ఆంధ్రప్రాంత కేంద్రచేనేత సహకార సంఘానికి రిజర్వుబ్యాంకువారు పది లక్షల రూపాయల అదనపురుణం ఇచ్చారు

ప్రాథమిక సహకార సంఘాలవద్ద నిల్వ ఉన్న వస్త్రాలు కొనుగోలుకై ఈ రుణాన్ని వినియోగించదలచినట్లు కేంద్ర సహకార సంఘం అధ్యక్షులు శ్రీ టి రామకృష్ణయ్య పేర్కొన్నారు ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు

కంటోన్మెంటు కార్మిక నాయకుని నిరాహార దీక్ష కొనసాగింపు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 22

ఓవర్ టైమ్‌అలవెన్సు ఇండిఅదే అలవెన్సు చెల్లించాలని ఉద్యోగ విరమణచేసిన వారి పిలలకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ కంటోన్మెంటు రోడ్డు కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీశివయ్య చేసున్న నిరాహారదీక్ష నేటికి ఐదవ రోజుకు పవేశించినది

ఈఉద్యమాన్ని నీరు కార్చడానికి కొంత మంది స్వార్థపరులు కుట్ర పన్నుతున్నారని ఆలాంటివారి నుండి జాగ్రత్త పడి తమ కోర్కెలు సాధించే వరకు ఆందోళన కొనసాగించ వలసిందిగా కోరు కార్మికసంఘం కార్యదర్శి శ్రీకె సాయన్న ఒక ప్రకటనలో పత్రికలను కోరారు

హత్యాకాండపై సమితి చర్చ వాయిదాకు ఆఫ్రికా దేశాల సూచన

ఐక్యరాజ్యసమితి సెప్టెంబర్ 22

11 మంది ఇజ్రాయిల్ క్రీడాకారులను దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ స్థాయిలో ఈ విధమైన హత్యాకాండపై చర్చ జరగాలని సమితి వద్దన కార్యదర్శి కుర్ట్ వాల్డ్‌హేమ్ చేసిన ప్రతిపాదన నేడు ఎటూ తేలకుండా ఉండిపోయింది

మెజారిటీ శ్వేతజాతి పభుత్వాలకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య యోధులు పోరాడుతున్న కార్యకలాపాలకు ఇది పోని కలిగిస్తుందన్న అభిపాయంతో ఆఫ్రికా దేశాలకు చెందిన డెలిగేట్లు ఈ ప్రతిపాదనను వాయిదా వెయ్యాలని కోరుతున్నారు

ఈ సమస్యపై చర్చను 1973సంవత్సరానికి వాయిదా వెయ్యాలని మారిషస్ రాయబారి ఎం కాశ్యప్ రామన్ సూచించారు

వ్యాపారసరళి

ఉల్లిగడ్డ గంజ్ ధరలు

మెసర్స్ జయప్రకాశ్ రామ్ అండ్ కంపెనీ

22-9-72

తెల్లఉల్లిపాయ

మూడుకోట్ల వ్యయంతో విశాఖలో వందలాది గృహాల నిర్మాణం

వచ్చే ఏడాదిలో పూర్తి చేయనున్నట్లు మంత్రి లక్ష్మణదాసు వెల్లడి

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం సెప్టెంబర్ 22

విశాఖపట్నంలో వందలాది గృహాల నిర్మాణ పథకానికి మూడు కోట్లు వెచ్చించనున్నట్లు గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ లక్ష్మణదాసు లక్ష్మణదాసు మొన్న ఇక్కడి చెప్పారు

వచ్చే సంవత్సరాంతం వరకు ఈ గృహాల నిర్మాణం పూర్తి కాగలదని ఆదిశంధి నిర్మాణ విశాఖపట్నాల సదసు కు ప్రారంభోత్సవంలో ఆయన చెప్పారు

మద్దిలపాలెం బోను కాలనీలో వెయ్యి గృహాలు నిర్మిస్తామని ఆయన చెపారు

ముర్కిపాడుల నిర్మాణాన్ని బోర్డు ఎర్పాటుకు కలను వచ్చే నవంబర్ నెలలో జరిగే శాసనసభ సమావేశాలలో ఎత్తి పెట్ట నున్నట్లు ఆయన తెలియ జేసారు

విశాఖలో మురికివాడలను నిర్మూలించి గృహవసతిని ఏర్పాటు చేసేందుకు రెండు కోటు వెచ్చించనున్నట్లు శ్రీ లక్ష్మణదాసు వివరించారు

విశాఖ అభివృద్ధి గృహవసతుల వివయంలో సంవత్సరం పదింపులతోసంమూడు కోటుల చర్చా గోష్ఠిని ఏర్పాటు చేయవలసిందని ముని పల్ చైర్మన్ స్థానికశాసన సభ్యుడు డాక్టర్ చెనకు ఆయన సూచించారు

హరిజనుల గృహవసతులగురించి పరిశీలించగలమని హరిజనులంతా ఐక్యమత్యంగా ఉండాలని శ్రీ లక్ష్మణదాసు కోరారు.

24 9 72 ఆదివారం
ఉదయం 10–00 గంటలకు
సికింద్రాబాద్, సీతాపలిమండి,
రవీంద్రనగర్ కాలనీలో
(స్థానికంగా)
ఆఖరు వేలం
కొత్తగా నిర్మించిన ఆర్ సి సి హౌస్ నెం: 2–117 అన్ని ఆధునిక సౌకర్యాలతో నెలకు రు 275/- కిరాయివచ్చునటి ఇంటిని 2 భాగాలుగా కాని లేదా ఒకేలాట్‌లోగాని వేలం వేయబడును
ఎస్టేట్ [నత్] కంపెనీ
(రిజిస్టర్డ్) స్టాక్‌బ్రోకర్స్ డైరెక్ట్
లాడ్జిలోపల
పోలీసు బజార్ మార్కెట్ ఫోన్: 51891
(Khan & Sons)

యు.పి.లో రాజకీయ సంక్షోభం లేదట

లక్నో సెప్టెంబర్ 22

ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం ఏర్పడలేదన్న ముఖ్యమంత్రి కమలాపతి త్రిపాఠీ అభిప్రాయంతో ఏకీభవిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి రాజేంద్రకుమారి బాజపేయి మొన్న ఒక ప్రకటన చేశారు.

ఢిల్లీలో నాయకులతో చర్చలు జరిపి వచ్చిన శ్రీమతి బాజపేయి రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు జరిపే పక్షానికి లేదన్నారు పార్టీలో విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకుంటారన్నారు

విద్యార్థులలో జాతీయ సమైక్యతకు కృషి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్ సెప్టెంబర్ 22

విద్యార్థులలో యువకుల జాతీయ సమైక్యతను పెంపొందించడానికి అలీదంగులు ఉపాధ్యాయులు వారలో మొదటి నుండి జాతీయ సమైక్యతాభావాన్ని కలిగించడానికి కృషి చేయాలని రిటైర్డ్ అడ్మిరల్ శ్రీ ఆర్ డి కటారి సికింద్రాబాద్ లోన్సమన్ క్లబ్ వార్షిక సభలో ప్రసంగిస్తూ సూచించారు

జాతీయ సమైక్యతా కృషిని ఇప్పుడు యువకులు లేవదీయాలని దేశంలో ఈ సమైక్యత స్థిరపడడానికి బహుశా మరో మూడు తరాలు పట్టవచ్చునని ఆయన అన్నారు

స్వాతంత్ర్యానికి ముందు జాతీయ సమస్య అనేది ఒక ప్రధాన సమస్యగా ఉండేదనీ అందుకు బహుశా కృషి జరిగిందని ఆయన అన్నారు

క్లబ్ అధ్యక్షుడు శ్రీ మైకెల్ అతిథికి స్వాగతం చెప్పారు

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ మొదటి కొలిమికి పేన ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 22

బొకారో ఉక్కుకర్మాగారంలో ఇనుము కరిగే మొట్టమొదటి కొలిమికి వచ్చే నెల 3వ తేదీన ప్రధాని శ్రీమతి గాంధీ ప్రారంభోత్సవం జరుపుతారు ప్రభుత్వ రంగంలో నిర్మించిన నమ్మగమైన ఉక్కు కర్మాగారాలలో ఇది నాలుగవది పెట్టుబడి దృష్ట్యా చూచినా ఉత్పత్తి దృష్ట్యా చూచినా మన దేశంలో ఇంత వరకు ప్రారంభించిన అన్ని పారిశ్రామిక ప్రాజెక్టుల కంటే కూడా ఇది బృహత్తరమైనది కొలిమలు వినియోగంలోకి రావడంతోపాటు తాప విద్యుత్ కరాగారం వారు ఉత్పత్తి చేసే కర్మాగారం ముడి సరుకులు చేరవేసే ఇతర యంత్ర సాధనాలన్నీ ఉపయోగంలోకి తీసుకొని రావడం జరుగుతుంది వచ్చే సంవత్సరం మధ్యలో ఈ కర్మాగారంలో 17 లక్షల టన్నుల మేరకు ఉత్పత్తి స్థాయి సాధించబడుతుంది ఆ దశలో ఇక్కడి ఏటా 17 లక్షల టన్నుల ఉక్కు దూలాలు 8 00 000 టన్నుల దుక్కు ఇనుము ఉత్పత్తి అవుతుంది.

ప్రభుత్వ పారిశ్రామిక విధాన ముఖ్యాంశాలపై త్వరలో ప్రకటన

న్యూఢిల్లీ సెప్టెంబరు 22 (పి టి ఐ)

ఇటీవల ఐరన్ అండ్ సిల్ కంపెనీని జాతీయీకరణ గమలను, కాపర్ కార్పొరేషన్‌నూ ప్రభుత్వ నిర్వహణలోనికి తీసుకున్న తర్వాత పరిశ్రమలలో పెట్టుబడులు మందగించిన కారణంగా మరల పెట్టుబడులకు ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసేటుండే ప్రభుత్వ పారిశ్రామిక విధాన ముఖ్యాంశాలను త్వరలో ప్రభుత్వం ప్రకటించునని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ రాష్ట్రాల పారిశ్రామిక మంత్రుల సమ్మేళనంలో సూచించినట తెలుస్తున్నది.

వెనుకబడిన ప్రాంతాలలో పారిశ్రామికాభివృద్ధి భారీ పరిశ్రమలు, విదేశ సహాయంతో నిర్వహిస్తున్న పరిశ్రమలపట్ల ప్రభుత్వ విధానాన్ని స్పష్టంచేసూ ఈ ప్రకటన వెలువడుతుందని తెలుస్తున్నది

వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించటానికి లైసెన్సింగ్ విధానాన్ని సులభం చేయాలని నేడు జరిగిన చర్చలలో రాష్ట్రాల పారిశ్రామిక మంత్రులు సూచించినట్టు కూడా తెలుస్తున్నది.

నిరుద్యోగులైన ఇంజనీర్లకు సాంకేతిక లకూ ఉద్యోగాలు కలిగించటానికై నూతన పరిశ్రమల స్థాపనావకాశాలను గురించి కూడా ఈ సమ్మేళనంలో చర్చించారు.

నల్లగొండలో ఎలక్ట్రిసిటీ బోర్డు ఉద్యోగుల సంఘం

నల్లగొండ సెప్టెంబర్ 22

నల్లగొండలోని ఎలక్ట్రిసిటీబోర్డు ఉద్యోగులు ఇటీవల శ్రీ జయరామారావు అధ్యక్షతన సమావేశమైనందుగా ఏర్పడటానికి నిర్ణయించుకున్నారు ఈ దిగువ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు టి నరసింహారెడ్డి ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతరెడ్డి పి శ్రీరాములు కార్యదర్శి బి జనార్దనరావు సంయుక్త కార్యదర్శి మహమ్మద్ అలి కోశాధికారి విద్యాసాగర్‌రావు

